# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
21-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 181

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# బెంగాల్‌లో మమతకు మరో షాక్!

ఉప ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టుకోలేని స్థితిలో దీదీ

నందిగ్రామ్ లో అభ్యర్థి నామినేషన్ వెనక్కి

రేజినగర్ లో అతి కష్టం మీద నిలబడిన అభ్యర్థి





2లో

# గులాబీ పార్టీలోకి దానం!

కాంగ్రెస్ గొంతు కోసిందంటూ అనుచరుల వద్ద ఆవేదన

శాసనసభలో కెసిఆర్ ఫ్యామిలీపై సానుకూల వ్యాఖ్యలు

ఒకవేళ సానుకూలత వస్తే తిరిగి బీఆర్ఎస్‌లోకి..

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణలో కీలక రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు అధికార కాంగ్రెస్ కెసిఆర్ ఫ్యామిలీని టార్గెట్ చేసుకుంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే కాంగ్రెస్లోకి ఫిరాయించిన గులాబీ పార్టీ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేసింది. దీంతో దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తారని అంతా భావించారు.



# కవిత కొత్త టెక్నిక్!

కొడంగల్‌లో భారీ బల ప్రదర్శన

హైదరాబాద్ నుంచి 200 కార్ల కాన్వాయ్ తో..

కోస్గిలో పాంచ జన్య సంకల్ప సభకు భారీగా తరలివచ్చిన జనం

కల్వకుంట్ల కవిత సీఎం రేవంత్ రెడ్డి పై దూకుడు ప్రదర్శించారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ లో భారీ బలప్రదర్శనకు దిగారు. పాంచ జన్య సంకల్ప సభకు భారీ ఏర్పాట్లు చేశారు. రాజధాని హైదరాబాదు నుంచి ఏకంగా 200 కార్లతో కూడిన భారీ కాన్వాయ్ తో ఆమె కొడంగల్ వైపు పయనం అయ్యారు.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఎన్నికలు ఏమీ లేకుండానే ఈ స్థాయిలో కవిత బలప్రదర్శన చేయడం హాట్ టాపిక్ అవుతోంది. ఈ స్థాయిలో శక్తిని ప్రదర్శించడం ద్వారా రాజకీయంగా బలమైన సంకేతాలు పంపాలని ఆమె వ్యూహం రచిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఈ భారీ యాత్ర హైదరాబాద్ నగర శివారులోని అప్పా జంక్షన్ వద్దకు

- మిగతా 4వ పేజీలో

# సూర్యాపేటలో ఘోర ప్రమాదం..

కారులో సజీవదహనమైన వైద్యుడు

డివైడర్‌ను ఢీకొట్టి కారులో చెలరేగిన మంటలు

ఖమ్మం న్యూరో సర్జన్ కాసకుర్తి జగదీశ్ సజీవదహనం

తలుపులు లాక్ అవ్వడంతో బయటకు రాలేకపోయిన వైద్యుడు



సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి, అందులో ప్రయాణిస్తున్న ప్రముఖ న్యూరో సర్జన్ సజీవదహనమయ్యారు.

ఖైరతాబాద్ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక ఖాయం అయ్యింది. సుప్రీంకోర్టుకు వెళ్ళనని దానం నాగేందర్ స్పష్టం చేయడంతో ఇది తేలిపోయింది. దీంతో ఖైరతాబాద్ బై పోల్స్ పై విస్తృత చర్చ ప్రారంభం అయింది. నిన్నటి వరకు దానం నాగేందర్ పై పోరాటం చేసిన గులాబీ పార్టీ ఇప్పుడు అదే సీటును తిరిగి స్వాధీనం చేసుకునేందుకు కసరత్తు మొదలుపెట్టింది. అభ్యర్థి ఎంపికపై ఫుల్ ఫోకస్ చేసింది. ఈ సీటును ఆశిస్తున్న నేతలు, వారి బలాబలాలపై ఒక అంచనా వేస్తోంది. ఎవరైతే బాగుంటుందనే ఫీడ్బ్యాక్ తెలుసుకునే పనిలో పడింది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో









# ఆ నలుగురు!

ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ ఆశావాహులు

రేసులో పిజెఆర్ కుమారుడు ముందంజ

దాసోజు శ్రావణ్ సైతం

టికెట్ ఆశిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు సాయి కిరణ్

తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్న మన్నె గోవర్ధన్ రెడ్డి




పి. జనార్ధన్ రెడ్డి కుమారుడు..

దివంగత నేత పి.జనార్ధన్ రెడ్డి తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది గులాబీ పార్టీలో. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు ఖైరతాబాద్ నుంచి పోటీ చేసిన విష్ణుకు.. నియోజకవర్గంలో ఉన్న పాత పరిచయాలు, ఆ కుటుంబానికి ఉన్న రాజకీయ అనుబంధం తమకు కలిసి వస్తుందని భారత రాష్ట్ర సమితి వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఖైరతాబాద్కు ఉప ఎన్నిక వస్తే విష్ణువర్ధన్ రెడ్డిని బరిలో దింపే ఆలోచనను ఎప్పటినుంచో చేస్తోంది గులాబీ పార్టీ.

**ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్..**

మరోవైపు గతంలో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన

2లో



# విశాఖలో ఫిల్మ్ నగర్!

చిత్ర పరిశ్రమ విస్తరణకు అడుగులు

సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

త్వరలో ఇండస్ట్రీ పెద్దలతో ప్రభుత్వం చర్చలు

**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** విశాఖలో చిత్ర పరిశ్రమ విస్తరణకు అడుగులు పడుతున్నాయా? కూటమి ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తుందా? సాగరనగరంలో

2లో

# దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం..



ఆయన మాటలు నమ్మొద్దు: మంత్రి పొంగులేటి

కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు

దళితుల భూములపై మంత్రి పొంగులేటి భరోసా

భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకేనని, భూసేకరణ కాదని వివరణ

కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

దళితులు, గిరిజనుల భూ హక్కులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ

రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు.

# ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం: హరీశ్ రావు

అవకాశం ఉన్నా కరెంట్ ఇవ్వకుండా లేని కరవును సృష్టిస్తున్నారంటూ హరీశ్ రావు ఫైర్

24 గంటల కరెంట్ పోయి 6-7 గంటలకే పరిమితమైందని విమర్శలు

మూడు పంటల నుంచి రైతుబంధు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ

పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని ప్రభుత్వానికి హెచ్చరిక



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

2లో



# పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు!

సౌదీ అరేబియాపై క్షిపణులు, డ్రోన్ల దాడి

ఇరాన్ మద్దతుతో హౌతి విద్రోహుల పంజా

అప్రమత్తమైన అమెరికా

ఆ తొమ్మిది దేశాల్లో ఉన్న తమ పౌరులకు అలెర్ట్

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్ :** పశ్చిమ ఆసియాలో మరోసారి యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి.

2లో




# ఆ నలుగురు!

(మొదటి పేజీ తరువాయి)



ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసిన శ్రావణ్ ప్రస్తుతం గులాబీ పార్టీ ఎమ్మెల్సీగా ఉన్నారు. నియోజకవర్గంతో ఉన్న అనుబంధంతో పాటు బీసీ సామాజిక సమీకరణలు కూడా తనకు అనుకూలంగా మారుతాయని ఆయన భావిస్తున్నారు. ఇక మరో నేత తలసాని సాయికిరణ్ పేరు కూడా వినిపిస్తోంది. ఈయన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు. ఖైరతాబాద్ టిక్కెట్ ఆశిస్తున్నట్లు పొలిటికల్ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.

**పార్టీకి విస్తృత సేవలు..**

మరోవైపు పార్టీ కోసం చాలా రోజులుగా పనిచేస్తూ వస్తున్నారు మన్నె గోవర్ధన్ రెడ్డి. 2014లో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసిన ఆయన.. 2018,, 2023లో దానం నాగేందర్ కు సీటు ఇవ్వడంతో సహకరించారు. అందుకే ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు చూస్తుంటే విష్ణువర్ధన్ రెడ్డి, దాసోజు శ్రవణ్, సాయికిరణ్, మన్నె గోవర్ధన్ రెడ్డి.. ఇలా నలుగురు పేర్లు వినిపిస్తున్నాయి. చివరకు ఎవరి పేరు ఖరారు చేస్తారో చూడాలి. ఇప్పటికే కేటీఆర్ దానం నాగేందర్ అనర్హతపై స్పందించారు. ఖైరతాబాద్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# సూర్యాపేటలో ఘోర ప్రమాదం..

ఈ విషాద ఘటన పిల్లలమర్రి శివారులోని హైదరాబాద్-ఖమ్మం జాతీయ రహదారిపై జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీశ్, తన కారులో ఖమ్మం వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పిల్లలమర్రి వద్దకు రాగానే ఆయన ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు కారు మొత్తం వ్యాపించడంతో డోర్లు లాక్ అయ్యాయి.దీంతో డాక్టర్ జగదీశ్ బయటకు వచ్చే అవకాశం లేకపోయింది. అగ్నిగోళంలా మారిన కారులో ఆయన మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవదహనమయ్యారు. రహదారిపై వెళ్తున్న ఇతర వాహనదారులు ఈ దృశ్యాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు!

మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భౌగోళిక రాజకీయ పరిస్థితులు మళ్లీ అత్యంత ఆందోళనకరంగా మారాయి. ఇరాన్ దాని ప్రాక్సి దళాలు, అమెరికా-ఇజ్రాయెల్ కూటమి మధ్య ఘర్షణలు తీవ్ర రూపం దాల్చాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఆందోళన పరిస్థితి నెలకొంది. రాబోయే సైనిక ముప్పును ముందస్తుగా ఊహిస్తూ ఇరాన్ తన సాయుధ బలగాలను తీవ్ర హెచ్చరిక హోదా జారీచేసింది. తమ రక్షణ వ్యవస్థను సిద్ధం చేయడంతో పాటు సైన్యానికి కూడా కీలక ఆదేశాలు జారీచేసింది. పరిస్థితుల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన క్యాంపు డేవిడ్ పర్యటనను వెంటనే రద్దు చేసుకున్నారు. అత్యవసరంగా వైట్ హౌస్ కు చేరుకున్నారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమెన్ నేతన్యహు సైతం తన అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరుగు ప్రయాణం అయ్యారు.

**రియాద్ తో పాటు ప్రధాన నగరాలపై..**

ఇరాన్ మద్దతు గల హౌతి విద్రోహులు సౌదీ అరేబియా రాజధాని రియాద్ తో పాటు పలు ప్రధాన నగరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డారు. ఈ భీకర దాడుల కారణంగా సౌదీ అరేబియా అంతట వైమానిక దాడి హెచ్చరికలు జారీ చేశారు. రియాద్ లోని ప్రధాన విమానాశ్రయం సమీపంలో భారీ ఎత్తున నల్లటి పొగలు, మంటలు చెలరేగడం తీవ్ర కలకలం రేపింది. సౌదీ సైనిక కూటమి ఎయిర్ డిఫెన్స్ సిస్టం ద్వారా ఒక బాలిస్టిక్ క్షిపణిని గాలిలోనే ధ్వంసం చేసింది. ఈ దాడులు గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా అప్రమత్తం అయ్యింది. పశ్చిమ ఆసియాలో 9 దేశాల్లో ఉన్న తన పౌరుల కోసం స్టెప్ అలర్ట్ ను జారీచేసింది. ఈ ప్రాంతంలో అమెరికన్ ప్రయోజనాలకు తీవ్ర ముప్పు పొంచి ఉన్నందున.. ఎమర్జెన్సీ లేకపోతే ఈ దేశాలకు ప్రయాణాలు చేయవద్దు అని అమెరికా ప్రభుత్వం హెచ్చరించింది.

**చమురు కేంద్రాలపై..**

కేవలం రియాద్ పై మాత్రమే కాదు.. ఎర్ర సముద్రం తీరంలోని ప్రముఖ చమురు ఎగుమతి కేంద్రమైన యాన్బూలోని సౌదీ అరమ్కో చమురు కేంద్రాలను కూడా టార్గెట్ చేసుకున్నారు. యమన్ రాజధాని సనాలో జరిగిన దాడులకు ప్రతి చర్యగానే ఈ దాడులు చేస్తున్నట్లు హౌతి వర్గాలు ప్రకటించాయి. ఈ నిరంతర దాడులు కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు సరఫరా, ఎర్ర సముద్ర సముద్రమార్గంలో వాణిజ్య నౌకల రాకపోకలకు తీవ్ర ముప్పు వాటిల్లింది. ఇప్పటికే గ్లోబల్ షిప్పింగ్ రంగం తీవ్ర ఆందోళన చెందుతుండగా... ఈ దాడులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పై పెను ప్రభావం చూపే అవకాశం ఉంది. అత్యంత క్లిష్ట పరిస్థితులు ఉన్న నేపథ్యంలో టర్కీ వంటి దేశాలు.. పాకిస్తాన్, సౌదీ అరేబియా తో కూడిన రక్షణ ఒప్పందాల ద్వారా సహాయం అందించేందుకు ముందుకు వచ్చాయి. మరోవైపు ఐక్యరాజ్యసమితి భద్రత మండలి ఈ హౌతి దాడులను తీవ్రంగా ఖండించింది. అమెరికా మాత్రం ప్రస్తుతానికి ప్రత్యక్ష సైనిక జోక్యానికి దూరంగా ఉంది. పరిస్థితిని గమనిస్తోంది. గల్ఫ్ దేశాలలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బెంగాల్‌లో మమతకు మరో షాక్!

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ పరిస్థితి మరింత దిగజారుతోంది. ఒకప్పుడు రాష్ట్రాన్ని శాసించిన ఆమె ఇప్పుడు ఉప ఎన్నికల్లో అభ్యర్థులను నిలపలేని పరిస్థితికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. మమత నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ చీలిక వర్గాలకు ఎన్నికల సంఘం కొత్త పేర్లు, గుర్తులు కేటాయించడం.. అదే సమయంలో అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడం హాట్ టాపిక్ గా మారింది. నందిగ్రామ్ ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకున్న తృణమూల్ అభ్యర్థి కలకలం రేపారు. అది మరువక ముందే రేజీనగర్ స్థానంలోనూ అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. అక్కడ కూడా అభ్యర్థి డ్రాప్ కావడం మమత బెనర్జీకి షాక్ తగిలినట్లు అయ్యింది. బెంగాల్ ను తన కను సన్నలతో శాసించిన మమతాకు ఇది కోలుకోలేని దెబ్బ.

**నామినేషన్ వెనక్కి..**

నందిగ్రామ్ లో మమతా వర్గం తరపున పోటీ చేయాల్సిన అభ్యర్థి సంచిత ప్రధాన్ దే గడువు ముగిసే సమయానికి తన నామినేషన్ వెనక్కి తీసుకున్నారు. రాజకీయంగా ఇది కలకలం సృష్టించింది. నామినేషన్ ఉపసంహరణకు ముందు ఆమె సీఎం సువేందు అధికారిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన అభ్యర్థి తప్పుకోవడంతో మమతా బెనర్జీ దిక్కు తోచని స్థితికి చేరుకున్నారు. ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్ కు మద్దతు ప్రకటిస్తున్నట్లు హడావిడిగా ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మిలన్ ప్రధాన్ పెండింగ్ లో ఉన్న పాత కేసుల కారణంగా అరెస్టు అయ్యారు.

**మమతా ధైర్యం చెప్పడంతో..**

నందిగ్రామ్ పరిణామాల ప్రకంపనలు మరువకముందే.. ముర్షిదాబాద్ జిల్లాలోని రేజినగర్ బై పోల్ నుంచి మమత వర్గం అభ్యర్థి రబీవుల్ అలాం చౌదరి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం కలకలం రేపింది. ప్రధానంగా పార్టీకి సాంప్రదాయంగా ఉన్న గడ్డి పూల గుర్తు కోల్పోవడం.. కొత్తగా కేటాయించిన ఫుట్బాల్ గుర్తును ప్రజల్లోకి తక్కువ సమయంలో తీసుకెళ్లడం కష్టం కావడం.. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలపై విపరీతమైన ఒత్తిడి, వేధింపులు పెరుగుతున్నాయని కారణాలతో ఆయన నామినేషన్ ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే వెంటనే మమతా బెనర్జీ స్వయంగా రంగంలోకి దిగారు. ఆయనతో మాట్లాడి పోలీసుల నుంచి భద్రతా భరోసా కల్పిస్తామని హామీతో.. అలం చౌదరి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. అయితే కనీస స్థాయిలో పోటీ ఇవ్వగలరా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి అయితే ఒకప్పుడు బెంగాల్ ను ఏకచత్రాధిపత్యంతో ఏలిన మమతా బెనర్జీ.. ఇప్పుడు రెండు ఉప ఎన్నికలను సైతం ఎదుర్కోలేని స్థితికి వచ్చారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

# దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం..

దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన 'దొర' కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన మొదలైంది.ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

# గులాబీ పార్టీలోకి దానం!

(మొదటి పేజీ తరువాయి)

కానీ అటువంటి పని చేయనని దానం తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం. అయితే ఇప్పుడు కాంగ్రెస్ దానం నాగేందర్ అభ్యర్థిగా ప్రకటిస్తుందా? లేకుంటే ఆయనను తప్పించి కొత్త నేతకు అవకాశం ఇస్తుందా అనేది చూడాలి. కానీ కాంగ్రెస్ హై కమాండ్ తీరుపై దానం నాగేందర్ తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీలోకి పిలిచి తనను నట్టేట ముంచారు అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు ప్రచారం సాగుతోంది. కెసిఆర్ ఫ్యామిలీ తిరిగి పిలిస్తే గులాబీ పార్టీలో చేరేందుకు ఆయన సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో ఒక వార్త వైరల్ అవుతోంది.

**మంత్రి పదవి హామీ తోనే..**

కేవలం మంత్రి పదవి హామీ తోనే దానం నాగేందర్ ను కాంగ్రెస్ లోకి పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసే సమయంలో ఓపెన్ ఆఫర్ ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఎంపీగా గెలిస్తే కేంద్ర రాజకీయాల్లో కీలకపాత్ర.. ఓడిపోతే రాష్ట్ర మంత్రివర్గంలో ఛాన్స్ ఇస్తామని చెప్పి ఆయనను తీసుకొచ్చినట్లు సమాచారం. అయితే తీరా కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత అనుకున్న స్థాయిలో ఆయనకు గౌరవ మర్యాదలు దక్కకపోవడంతో తీవ్ర ఆవేదనతో ఉన్నారట దానం నాగేందర్. దీనికి తోడు ఇప్పుడు అనర్హత వేటు పడడంతో ఆయన తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్లో తన గొంతు కోశారని ఆయన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు ప్రచారం సాగుతోంది.

**మారిన మనసు..**

ఇటీవల కాలంలో దానం నాగేందర్ మనసు మారినట్టు కనిపించింది. గులాబీ పార్టీ నాయకత్వానికి ఫేవర్ గా ఆయన మాట్లాడుతూ వస్తున్నారు. పెట్టుబడులు తేవడంలో కేటీఆర్ భేష్ అంటూ అసెంబ్లీలోనే ప్రశంసల వర్షం కురిపించారు. కెసిఆర్ చావు కోరుకోవడం కరెక్టు కాదు అంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు చురకలు అంటించారు. ఇందిరమ్మ ఇళ్లలో తనకు ప్రభుత్వం అన్యాయం చేసిందంటూ విమర్శించారు. అంతకుముందు హైడ్రా తీరుపై మీడియా ముందే అసహనం వ్యక్తం చేశారు. అయితే ఈ పరిస్థితులన్నీ చూస్తుంటే దానం నాగేందర్ తిరిగి కారు ఎక్కడం ఖాయం అన్న టాక్ పొలిటికల్ వర్గాల్లో ఉంది.

**ఒకవేళ పిలిస్తే..**

భారత రాష్ట్ర సమితి నాయకత్వం తిరిగి పిలిస్తే దానం నాగేందర్ గులాబీ పార్టీలో చేరడం ఖాయమని టాక్ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో అనుకున్న స్థాయిలో నాగేందర్ కు గౌరవం దక్కడం లేదు. పైగా గులాబీ పార్టీకి బలమైన అభ్యర్థి ఖైరతాబాద్ లో లేరు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ దానం నాగేందర్ ను తప్పించాలని చూస్తే మాత్రం ఆయన ముందుగానే హస్తానికి గుడ్ బై చెబుతారు. ఇప్పటికే కాంగ్రెస్ మాటలను నమ్మి చేతులు కాల్చుకున్నాను అన్న అభిప్రాయం ఆయనలో ఉంది. అటు గులాబీ పార్టీ కి క్షేత్రస్థాయిలో ఖైరతాబాద్ లో బలం లేదు. దానం నాగేందర్ ను వెనక్కి పిలిచి ఆయన అభ్యర్థిత్వాన్ని ఖాయం చేస్తే.. ఇక్కడ గులాబీ పార్టీ గట్టెక్కే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ తీసుకునే నిర్ణయం బట్టి దానం నాగేందర్ అడుగులు ఉండనున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం: హరీశ్ రావు

ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు. "అవకాశం ఉన్నప్పటికీ విద్యుదుత్పత్తి చేయకుండా బొగ్గు కొరత అనే సాకుతో కరెంట్ కోతలు విధిస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు కేవలం 6-7 గంటల నాణ్యత లేని విద్యుత్ మాత్రమే వస్తోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా నదిలో నీళ్లున్నా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి లిఫ్టులను ఆన్ చేయడం లేదు," అని హరీశ్ రావు మండిపడ్డారు. మూడు పంటల నుంచి రైతుబంధు నిధులు విడుదల చేయలేదని, కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తుచేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిపై ప్రమాణం చేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దేవుణ్ని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్లపై ఇచ్చిన 420 హామీలు, గొర్రెల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ఊసే లేదని విమర్శించారు. తనను ప్రశ్నించినందుకు పిట్ట బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదని, ఆయన సంగతి చూస్తామని హెచ్చరించారు. "కేసీఆర్‌పై బురద చల్లితే రైతులకు న్యాయం జరగదు. పాలించడం చేతకాకపోతే నుదుటిపై 'నామమ్' రాసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని హరీశ్ రావు హితవు పలికారు.

# విశాఖలో ఫిల్మ్ నగర్!



సినిమా షూటింగులు పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నంది పురస్కారాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు విశాఖలో చిత్ర పరిశ్రమ విస్తరణకు సంబంధించి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. సినీ పరిశ్రమకు అవసరమైన లొకేషన్లు విశాఖలో పుష్కలం. అటువంటి వాటిని గుర్తించి.. సినీ షూటింగ్ లు పెరిగేలా కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**అంతా అనుకూలం..**

సాధారణంగా విశాఖ అంటేనే పర్యాటక రంగానికి పెట్టింది పేరు. ఇక్కడ ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తుంది. విశాఖ అంటేనే కల్చరల్ క్యాపిటల్ అంటారు. టూరిజానికి కేరాఫ్ అని చెబుతారు. సినీ రాజధానిగా కూడా అభివర్ణిస్తారు. ఎన్నెన్నో విజయవంతమైన చిత్రాలు విశాఖలో షూటింగులు జరుపుకున్నాయి. సువిశాలమైన సాగర తీరం.. అంతకుమించి మన్య ప్రాంతం విశాఖ సొంతం. పైగా విశాఖలో రామానాయుడు స్టూడియో కూడా ఉంది. ఇప్పుడు ఫిలింనగర్ ని కూడా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇది పాత ప్రతిపాదనే. 2014 నుంచి 2019 మధ్య విశాఖలో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్కు ప్రతిపాదించారు. నాడు సీఎం హోదాలో చంద్రబాబు శంకుస్థాపన కూడా చేశారు.

**అప్పట్లో భూ కేటాయింపు..**

విశాఖ బీచ్ రోడ్ ప్రాంతంలోని తిమ్మాపురంలో ఐదు ఎకరాల భూమిని ఫిలింనగర్ భవనాల నిర్మాణం కోసం అప్పట్లో కేటాయించారు. అయితే అప్పట్లో ఉత్తర్వుల్లో కొన్ని సాంకేతిక అంశాలు పేర్కొనక పోవడం వల్ల ఆ ప్రతిపాదన ముందుకెళ్లలేదు. సాంకేతిక అంశాలు సరిచేస్తూ కొత్త జీవో ఇవ్వాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాజాగా విశాఖలో ఇళ్ల పట్టాల పంపిణీకి వచ్చిన చంద్రబాబు దృష్టికి ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ విషయాన్ని మరోసారి తీసుకెళ్లారు. దీంతో వెంటనే సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ భూ కేటాయింపు జరిగితే భవన నిర్మాణం చేపట్టాలని కూడా తీర్మానించారు.

**కొత్త కార్యవర్గం ఏర్పాటు..**

మరోవైపు విశాఖలో ఫిల్మ్ నగర్ కి కొత్త కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్గా విశాఖ ఉత్తరం బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఎన్నికయ్యారు. గంటా శ్రీనివాసరావు తో పాటు కూటమి ప్రజాప్రతినిధులు కూడా ఫిలింనగర్ ద్వారా సినీ ఆక్టివిటీని విశాఖలో పెంచాలని చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం కూడా దీనిపై సానుకూలత ఉంది. దీంతో చిత్ర పరిశ్రమ విస్తరణకు సంబంధించి అడుగులు వడివడిగా పడుతున్నాయి. దీనిపై చిత్ర పరిశ్రమ పెద్దలతో సైతం ఏపీ ప్రభుత్వం చర్చలు జరపనుంది. ఏపీలో చిత్ర పరిశ్రమకు సంబంధించి రాయితీలు ఇస్తామని హామీ ఇచ్చే అవకాశం ఉంది. మొత్తానికి అయితే విశాఖలో చిత్ర పరిశ్రమ విస్తరణ శుభ సూచకం.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 21-9-2026


# నార్సింగి అల్లుదా హోమ్స్‌లో ఘనంగా వినాయక పూజలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): నార్సింగి కచువ కాలనీలోని అల్లుదా హోమ్స్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విఘ్నేశ్వర మండపం వద్ద వివిధ ఆటల పోటీలు, బహుమతి ప్రదాన కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ వాసులు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది. నిర్వాహకులు మాట్లాడుతూ అందరి సహకారం, ఉత్సాహం, ఐక్యతతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు ప్రజల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మంచి ప్రయత్నం భవిష్యత్‌లో మరిన్ని సామాజిక కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, కైరం కొండ వినోద్, మాజీ ఎంపీటీసీ సాయిరాం ముదిరాజ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మణికొండలో గణేష్ మండపాలను సందర్శించిన బీజేపీ నాయకులు





గండిపేట(క్రైమ్ మిర్రర్): గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మణికొండ డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను మణికొండ మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి సందర్శించారు. మండపాల్లో కొలువుదీరిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హుడా కాలనీలోని గణేష్ మండపం వద్ద భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. గణనాథుడి ఆశీస్సులు భక్తులు, వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ బీజేపీ అధ్యక్షులు బి. రవికాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరి బీరప్ప, మాజీ కోఆప్షన్ సభ్యులు జొన్నాడ సిద్ధప్ప, మాజీ వార్డు సభ్యులు రాజేష్, పి. మధు తదితరులు పాల్గొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాలాపూర్ మహా గణనాధుడిని దర్శించుకున్న రామచందర్ రావు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ మహా గణనాధుడిని తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు బీజేపీ శ్రేణులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఎన్. రామచందర్ రావు ను శాలువాతోసత్కరించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాలాపూర్ మహా గణనాధుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని, విఘ్నాలను తొలగించి ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించాలని గణనాధుడిని ప్రార్థించానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని స్వామివారిని కోరుకున్నానని తెలిపారు.

## మణికొండ క్వార్టర్స్‌లో ఘనంగా అన్నప్రసాద వితరణ



గండిపేట(క్రైమ్ మిర్రర్): గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మణికొండ క్వార్టర్స్‌లో దివ్యజ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1,500 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దివ్యజ్యోతి యూత్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## పర్వేదలో భవానీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం

### సర్పంచ్ సురేందర్ గౌడ్‌కు ఘన సన్మానం



క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామంలో ఆదివారం రాత్రి భవానీల యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి పర్వేద గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భవానీల యువజన సంఘం అధ్యక్షులు, సభ్యులు సర్పంచ్ సురేందర్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామ వార్డు సభ్యులను కూడా సన్మానించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా యువత ఉత్సాహంగా పాల్గొని, భక్తి గీతాలు, నినాదాలతో సందడి చేశారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్ర మం లో జగదీష్, రామకృష్ణ, రాములు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో నూతన కాంగ్రెస్ పదాధికారులకు ఘన సన్మానం



గండిపేట(క్రైమ్ మిర్రర్): మణికొండ, నేక్నాంపూర్ 127, 128 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీకి నూతనంగా ఎన్నికైన పదాధికారులను మణికొండ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. 127వ డివిజన్ నుంచి టీపీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సంగం కిరణ్ కుమార్, 128వ డివిజన్ అధ్యక్షుడిగా జితేందర్, 127వ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా మహేందర్ రెడ్డి, 128వ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా కస్తూరి శ్రావణ్, మహిళా అధ్యక్షురాలిగా సావిత్రి, ఏ బ్లాక్ అధ్యక్షురాలిగా ఇందిర నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నూతన పదాధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, ముత్యాలు, ప్రవీణ్, మహేష్ రెడ్డి, అఖిల్ పటేల్, షేక్ హాజీ, కే. శ్రీకాంత్ రెడ్డి, విట్టల్ రెడ్డి, బి. రాములు, నాయుడు శ్రీనివాస్, క్రాంతి కుమార్, శ్రీకాంత్, ప్రదీప్ రెడ్డి, ఎస్. తరుణ్, సంతోష్, ఆంజనేయులు, సత్యనారాయణ, రమేష్, కరుణాకర్, నాగేష్, మారుతి, శంకర్, రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మణికొండ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, బాధ్యతలు లభిస్తాయని అన్నారు. నూతనంగా ఎన్నికైన పదాధికారులకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## గణేష్ మండపాల వద్ద భద్రాచలం ముత్యాల తలంబ్రాల పంపిణీ



గండిపేట(క్రైమ్ మిర్రర్): వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మణికొండ డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త, మీడియా అండ్ కమ్యూనికేషన్స్ విభాగం వాసిరెడ్డి నరేష్ సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్నర్‌స్టోన్ గేటెడ్ కమ్యూనిటీ, మణికొండ గార్డెన్స్, ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించిన వాసిరెడ్డి నరేష్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయా మండపాల వద్ద భక్తులకు భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వంటి పండుగలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా అసోసియేషన్ల సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో సాయిరెడ్డి ప్యానెల్ విజయం

గండిపేట(క్రైమ్ మిర్రర్): శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ ఎన్నికల్లో సాయిరెడ్డి ప్యానెల్ 90 ఓట్లు సాధించి, సమీప ప్రత్యర్థి కృష్ణ ప్యానెల్‌పై 18 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. సాయిరెడ్డి ప్యానెల్ నుంచి ప్రెసిడెంట్‌గా సాయిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీగా మల్లేష్, ట్రెజరర్‌గా రాజిరెడ్డి ఎన్నికయ్యారు. విజయం అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమ ప్యానెల్‌పై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన శాంతినగర్ కాలనీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం అందరి సహకారంతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో కాలనీ వాసులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## హైదర్ నగర్ కాలనీలో గణేష్ పూజలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట(క్రైమ్ మిర్రర్): గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హైదర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని మాజీ కౌన్సిలర్ ఉషారాణి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీలో ఘనంగా అన్నదాన కార్యక్రమాలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలోని పలు గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్ గౌడ్, కాశి గారి యాదగిరి నేత, రమేష్ ముదిరాజ్, గంజి రాజు నేత, పున్న కృష్ణయ్య నేత, దొంత రాజు నేత, ఒగ్గు జనార్ధన్ నేత, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదర్శ కాలనీలోని హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్ గౌడ్‌తో పాటు కాశి గారి యాదగిరి, దొంత రాజు, లక్ష్మణ్, ఏ. నరేష్, జనార్ధన్, దాస బాల్ రాజ్, పున్న కృష్ణయ్య తదితరులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని చాటుతున్న నిర్వాహకులను పలువురు అభినందించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్

4
సోమవారం
21-9-2026



## కవిత కొత్త టెక్నిక్!

చేరుకున్న సమయంలో కవితకు భారీ స్వాగతం లభించింది.

**ప్రత్యేక ఆకర్షణగా..**

దారి పొడవున వందలాది వాహనాలతో భారీ కాన్వాయ్ అనుసరించడం అందర్నీ ఆకట్టుకుంది. దారి పొడవునా కార్యకర్తలు కవితకు గజమాలతో సత్కరిస్తూ.. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. తమ నాయకురాలికి ఘనంగా మద్దతు తెలిపారు. వందలాది వాహనాలు వరుస కట్టడంతో ఆ ప్రాంతంలో కొంతసేపు సందడి నెలకొంది. భారీగా క్యాడర్ తరలిరావడంతో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్రధాన నియోజకవర్గాలను టార్గెట్ చేస్తూ ఇలాంటి భారీ హంగామాలు, కార్ల ర్యాలీలు నిర్వహించడం ద్వారా మీడియాలో, ప్రజల్లో విపరీతమైన ప్రచారం వస్తుందన్న పగడ్బందీ వ్యూహాన్ని కవిత అమలు చేస్తున్నారు. అయితే ఇప్పుడు నేరుగా ఆమె కొడంగల్ టార్గెట్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆమె వ్యూహం ఏంటన్నది అంతు పట్టడం లేదు. రాజకీయంగా ఇప్పటివరకు గులాబీ పార్టీని టార్గెట్ చేసుకున్నారు. ముమ్మందు మరింత దూకుడు పెంచి జాతీయ పార్టీలుగా ఉన్న బిజెపి, కాంగ్రెస్ లను సైతం లక్ష్యంగా చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**అచ్చం తండ్రి మాదిరిగా..**

ప్రస్తుతం కవిత తన తండ్రి కెసిఆర్ వ్యూహాలను అనుసరిస్తున్నారు. గతంలో కెసిఆర్ ఇదే మాదిరిగా వ్యవహరిస్తుండేవారు. ఇటీవల కెసిఆర్ ఫ్యామిలీ పై భూ అస్త్రాన్ని ప్రయోగించారు రేవంత్ రెడ్డి. వారి కుటుంబానికి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వందల ఎకరాల భూములు ఉన్నట్లు ఆరోపించారు. అందులో కవిత ఆస్తులు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో ఆమె స్పందించారు. హరీష్ రావు నిబంధనలకు విరుద్ధంగా వేలాది ఎకరాలు సంపాదించారంటూ ఆమె చురకలు అంటించారు. ఆ వివరాలు కావాలంటే ప్రభుత్వానికి పంపిస్తానని కూడా చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు కొడంగల్ ను ఆమె టార్గెట్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఆమె ఎంచుకున్న మార్గం మాత్రం ఆకట్టుకుంటుంది. కేవలం సభకు హాజరవ్వడం మాత్రమే కాదు.. మార్గంలో జనబాహుల్యం దృష్టిని ఆకర్షించేలా ఇలా భారీ కాన్వాయ్ తో వెళ్లడం మాత్రం రాజకీయంగా ప్రత్యర్థుల్లో సెగలు పుట్టిస్తోంది. మరోవైపు కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో జరిగిన పాంచ జన్య సంకల్ప సభకు భారీ జనవాహిని తరలివచ్చింది. పదునైన మాటలతో కవిత తన విశ్వరూపం చూపించారు.

## బాలాపూర్ వినాయకుడిని దర్శించుకున్న హీరో విజయ్ దేవరకొండ.. సెల్ఫీల కోసం ఎగబడ్డ ఫ్యాన్స్

**బాలాపూర్ గణనాథుని దర్శించుకున్న హీరో విజయ్ దేవరకొండ**

**మాజీ మంత్రి సబితా రెడ్డి తనయుడితో కలిసి ప్రత్యేక పూజలు**

**విజయ్‌కు లడ్డూ ప్రసాదం అందించి సత్కరించిన ఉత్సవ కమిటీ**

**హీరోని చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులు**

హైదరాబాద్ నగరంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న వేళ, టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రసిద్ధ బాలాపూర్ గణనాథుని దర్శించుకున్నారు. శనివారం రాత్రి ఆయన బాలాపూర్ మండపానికి విచ్చేసి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుమారుడు పట్లోళ్ల కౌశిక్ రెడ్డితో కలిసి విజయ్ ఈ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి, ఇతర సభ్యులు విజయ్ దేవరకొండను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంతో ప్రఖ్యాతిగాంచిన బాలాపూర్ లడ్డూను ప్రసాదంగా అందజేశారు. విజయ్ దేవరకొండ రాకతో మండపం వద్ద సందడి వాతావరణం నెలకొంది. తమ అభిమాన హీరోను చూసేందుకు యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 'విజయ్ అన్న' అంటూ నినాదాలు చేస్తూ సందడి చేశారు. ఫోటోలు, సెల్ఫీల కోసం ఎగబడటంతో ప్రాంగణమంతా అభిమానులతో నిండిపోయింది. అభిమానుల ఉత్సాహానికి విజయ్ కూడా అభివాదం చేస్తూ స్పందించారు.



## కల్పిత నాయకుడా.. చరిత్రపై ప్రశ్నలా?

### హమారా ప్రసాద్ పుస్తకం చుట్టూ ఎందుకింత దుమారం?

డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ఈ పేరు భారతదేశ చరిత్రలో ఒక వ్యక్తిని మాత్రమే సూచించదు. రాజ్యాంగం, సామాజిక న్యాయం, కుల వివక్షకు వ్యతిరేక పోరాటం, అణగారిన వర్గాల హక్కులు.. ఇలా ఎన్నో అంశాలతో ముడిపడి ఉన్న పేరు. అలాంటి వ్యక్తిని 'కల్పిత నాయకుడు'గా పేర్కొంటూ హమారా ప్రసాద్ రాసిన పుస్తకం ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చకు కారణం అయ్యింది. ఈ పుస్తకాన్ని సమర్థిస్తున్న వారు దీన్ని చరిత్రను ప్రశ్నించే ప్రయత్నంగా చూస్తుండగా, వ్యతిరేకిస్తున్నవారు అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని, ఆయన చారిత్రక పాత్రను అవమానించే ప్రయత్నంగా అభివర్ణిస్తున్నారు. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతుంది. అంబేద్కర్ మీద విమర్శ చేయకూడదా? లేదంటే, అంబేద్కర్‌పై విమర్శ పేరుతో ఏది చెప్పినా చరిత్రగా అంగీకరించాలా? ఈ రెండు ప్రశ్నలకు మధ్యలోనే ఈ వివాదాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంది.

**అంబేద్కర్‌ను విమర్శించడం కొత్త విషయం కాదు!**

ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పుకోవాలి. అంబేద్కర్ చరిత్రకు అతీతమైన వ్యక్తి కాదు. ఆయన తీసుకున్న అనేక రాజకీయ, సామాజిక, ఆర్థిక నిర్ణయాలపై ఆయన కాలంలోనే విమర్శలు వచ్చాయి. రాజ్యాంగ రచన ప్రక్రియలో కూడా ఆయన ప్రతిపాదనలు, డ్రాఫ్టింగ్ కమిటీ పనితీరుపై సభ్యులు విమర్శలు చేశారు. 1949లో రాజ్యాంగ సభ చర్చల్లో డ్రాఫ్టింగ్ కమిటీ పనిపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అంబేద్కర్ స్వయంగా తన కమిటీకి వచ్చిన విమర్శలను సభలో ప్రస్తావించారు. అంతేకాదు, రాజ్యాంగ రూపకల్పనలో బీఎన్ రావు, వివిధ కమిటీలు, డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులు, రాజ్యాంగ సభ మొత్తం కలిసి పనిచేసిన విషయాన్ని కూడా ఆయన స్వయంగా గుర్తించారు. అంటే.. అంబేద్కర్‌ను విమర్శించడం చరిత్రకు వ్యతిరేకం కాదు. కానీ, విమర్శ అంటే ఆరోపణ కాదు. ఆరోపణ అంటే ఆధారం లేని నిర్ణయం కాదు. అక్కడే, ఈ పుస్తకంపై జరుగుతున్న చర్చలో అసలు ప్రమాణం ఉండాలి.

**'కల్పిత నాయకుడు' అనే పదమే అసలు వివాదానికి కారణం!**

ఒక చారిత్రక వ్యక్తిని 'కల్పిత నాయకుడు' అని పిలవడం సాధారణ విమర్శ కంటే చాలా తీవ్రమైన వాదన. దాని అర్థం ఏమిటి? అంబేద్కర్ చుట్టూ ఏర్పడిన చారిత్రక కథనం వాస్తవాలకు భిన్నమా? ఆయనకు ఆపాదిస్తున్న పాత్రలో కొంత భాగం అతిశయోక్తా? ఆయన చేసిన పనులకు ఇతరులకు దక్కాల్సిన కీర్తి దక్కకుండా పోయిందా? లేక, ప్రచురణకర్త చెబుతున్నట్టుగా ప్రస్తుత చరిత్ర, రాజకీయ కథనాలను కొత్త దృష్టితో పరిశీలించడమే పుస్తక ఉద్దేశమా? ఇవి తేల్చాల్సింది నినాదాలతో కాదు. పేజీలతో.. ఆధారాలతో.. చారిత్రక పత్రాలతో.

**అంబేద్కర్ పాత్రపై చరిత్ర ఏం చెబుతోంది?**

ఇక్కడ భావోద్వేగాలను పక్కన పెట్టి రికార్డులను చూడాలి. 1948 నవంబర్ 4న బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టారు. ఆయన డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించారు. అయితే, రాజ్యాంగం ఒక్క అంబేద్కర్ రచన అని చెప్పడం చారిత్రక ప్రక్రియను పూర్తిగా చూపించదు. బీఎన్ రావు రూపొందించిన ముసాయిదా, వివిధ కమిటీల నివేదికలు, రాజ్యాంగ సభ చర్చలు, డ్రాఫ్టింగ్ కమిటీ పని, సభ్యుల సవరణలు.. ఇవన్నీ రాజ్యాంగ నిర్మాణంలో భాగం. ఇది ఒక ముఖ్యమైన తేడా. “అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఒక్కడే రాశాడు” అనడం ఎంత నిజం సరళీకరణో.. “అంబేద్కర్‌కు రాజ్యాంగ నిర్మాణంలో ప్రత్యేకమైన పాత్రే లేదు” అనడం కూడా అంతే సరళీకరణ అవుతుంది. చరిత్ర సాధారణంగా ఈ రెండు అంచుల మధ్య ఉంటుంది.

**విమర్శకుల అభ్యంతరం ఏంటి?**

పుస్తకానికి వ్యతిరేకంగా ఉన్న అంబేద్కరిస్టులు ప్రధానంగా రెండు రకాల అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఒకటి.. అంబేద్కర్ చారిత్రక పాత్రను తక్కువ చేసి చూపుతున్నారనే ఆరోపణ. రెండోది.. అంబేద్కర్‌పై అనుచితమైన, అవమానకర వ్యాఖ్యల ద్వారా సామాజిక ఉద్రిక్తతకు దారితీయవచ్చనే ఆందోళన. గత కొద్ది రోజులుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పుస్తకాన్ని నిషేధించాలని, హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిరసనలు కొనసాగాయి. ఫిర్యాదులు నమోదయ్యాయి. కొన్ని వర్గాలు ఈ పుస్తకం వెనుక రాజకీయ ప్రేరేపిత ప్రయోజనాలు ఉన్నాయని కూడా ఆరోపిస్తున్నాయి. అయితే, అలాంటి ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా కాకుండా ఆయా వర్గాల ఆరోపణలుగానే చూడాలి.

**రచయితకు ఉన్న హక్కు ఏంటి?**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఖ) పౌరులకు భావ ప్రకటన స్వేచ్ఛను కల్పిస్తుంది. అదే సమయంలో ఆర్టికల్ 19(2) కింద ప్రజా శాంతి, పరువు నష్టం, నేరానికి ప్రేరేపించడం లాంటి అంశాలపై చట్టబద్ధమైన పరిమితులకు అవకాశం ఉంది. అందువల్ల చర్చను రెండు అంచుల్లోకి నెట్టడం సరికాదు. “విమర్శించారు కాబట్టి కేసు పెట్టాలి” అనడం ఒక అంచు. “భావ ప్రకటన స్వేచ్ఛ ఉంది కాబట్టి ఏదైనా చెప్పొచ్చు” అనడం మరో అంచు. ఇక్కడ అసలు ప్రశ్న ఏంటంటే.. పుస్తకంలో ఏముంది? ఏ ఆధారాలు చూపించారు? ఏ చారిత్రక వాదనలు చేశారు? అవి అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆధారాలతో సరిపోతున్నాయా? ఎక్కడ



రచయిత అభిప్రాయం ఉంది? ఎక్కడ నిర్ధారించదగిన చారిత్రక వాస్తవం ఉంది? ఇవే పరిశీలించాల్సిన ముఖ్యమైన అంశాలు.

**అంబేద్కర్‌ను దేవుడిగా చేయడమూ.. దోషిగా చేయడమూ రెండూ చరిత్ర కాదు!**

అంబేద్కర్‌ను విమర్శించకూడదనే భావన పెరిగితే చరిత్ర పరిశోధనకు నష్టం. అదే సమయంలో అంబేద్కర్ గురించి నిరాధారమైన ఆరోపణలను చారిత్రక సత్యాలుగా ప్రచారం చేసినా చరిత్రకే నష్టం. ఒక చారిత్రక వ్యక్తి గురించి రాయాలంటే ఆయనకు అనుకూలమైన విషయాలు మాత్రమే కాకుండా, ఆయనపై వచ్చిన విమర్శలు కూడా చదవాలి. అలాగే, విమర్శలు చదివేటప్పుడు వాటికి ఆధారాలు ఉన్నాయా? లేదా? అన్నదీ చూడాలి. భక్తి చరిత్ర కాదు. ద్వేషం కూడా చరిత్ర కాదు. ఆధారమే చరిత్రకు అసలు కొలమానం.

**ఈ వివాదంలో అసలు గెలవాల్సింది ఎవరు?**

ఈ పంచాయితీలో హమారా ప్రసాద్ గెలవాలా? ఆయనను వ్యతిరేకిస్తున్న వర్గాలు గెలవాలా? అది అసలు ప్రశ్న కాదు. నిజం గెలవాలి. పుస్తకంలో వాస్తవ ఆధారాలు ఉంటే వాటిని పరిశీలించాలి. వాదనల్లో తప్పులు ఉంటే చారిత్రక ఆధారాలతో ఖండించాలి. అభ్యంతరకరమైన అంశాలుంటే వాటిపై చట్టపరమైన మార్గం ఉంది. కానీ, పుస్తకాన్ని చదవకుండానే తీర్పు చెప్పడం సరికాదు. అదే సమయంలో పుస్తకంలో ఉన్న ప్రతి మాటను “చరిత్రను తిరగరాస్తున్న గొప్ప నిజం”గా స్వీకరించడం కూడా సరైన పద్ధతి కాదు.

**పుస్తకాన్ని నిషేధించాలా? లేక ఎదుర్కోవాలా?**

ఈ వివాదంలో ఇదే అత్యంత సున్నితమైన ప్రశ్న. పుస్తకం ప్రచురణపై నిషేధం కోరుతూ పలువురు అంబేద్కరిస్టులు సంఘాలు ఇప్పటికే నిరసనలు చేపట్టాయి. కానీ, ఒక పుస్తకంలోని చారిత్రక వాదనలకు బలమైన సమాధానం ఇవ్వాలంటే మరో మార్గం కూడా ఉంది. పుస్తకాన్ని చదవాలి. ప్రతి ఆరోపణను విడిగా తీసుకోవాలి. దానికి చారిత్రక ఆధారం ఏంటో అడగాలి. తప్పయితే ఆధారాలతో ఖండించాలి. ఇది భావోద్వేగ ప్రతిస్పందన కంటే చాలా బలమైన సమాధానం. ఎందుకంటే, ఒక పుస్తకాన్ని నిషేధిస్తే దాని చుట్టూ ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉంటుంది. కానీ, అదే పుస్తకంలోని వాదనలను ఆధారాలతో పరిశీలిస్తే చర్చ వ్యక్తి నుంచి విషయానికి మారుతుంది.

**అసలు సమస్య అంబేద్కర్ కాదు.. చరిత్రను ఎలా చదవాలన్నదే!**

ఈ వివాదాన్ని కేవలం అంబేద్కర్ అనుకూలం, వ్యతిరేకం అనే రెండు రంగుల్లో చూడటం చాలా చిన్నచూపు అవుతుంది. అసలు చర్చ ఇంకా పెద్దది. మన చరిత్రను ఎవరు రాస్తారు? ఎవరి వాదన అధికారిక చరిత్రగా మారుతుంది? ఎవరి పాత్రను ఎక్కువగా చూపిస్తారు? ఎవరి పాత్రను తగ్గిస్తారు? కొత్త ఆధారాలు వస్తే పాత కథనాలను మార్చడానికి సిద్ధంగా ఉన్నామా? ఇలాంటి ప్రశ్నలు అడగడం తప్పు కాదు. కానీ, ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పేటప్పుడు ఆధారాలను వదిలిపెట్టకూడదు.

చివరగా.. 'కల్పిత నాయకుడు' పుస్తకం చుట్టూ జరుగుతున్న వివాదం కేవలం ఒక రచయిత, ఒక పుస్తకం, ఒక చారిత్రక వ్యక్తి మధ్య గొడవగా చూస్తే అసలు విషయం మిస్సవుతుంది. ఇది భావ ప్రకటన స్వేచ్ఛకు, చారిత్రక బాధ్యతకు మధ్య ఉన్న సున్నితమైన గీతపై జరుగుతున్న చర్చ. అంబేద్కర్‌పై విమర్శ ఉండొచ్చు. కానీ, విమర్శకు ఆధారం ఉండాలి. అంబేద్కర్‌ను గౌరవించొచ్చు. కానీ, గౌరవం చరిత్ర పరిశోధనకు తలుపులు మూయకూడదు. పుస్తకాన్ని వ్యతిరేకించొచ్చు. కానీ, ముందుగా పుస్తకంలో ఏముందో తెలుసుకోవాలి. రచయితను సమర్థించొచ్చు. కానీ, ఆయన చేసిన ప్రతి వాదనను ఆధారం లేకుండా నిజమని అంగీకరించాల్సిన అవసరం లేదు. చరిత్రకు అభిమానులు అవసరం లేదు. చరిత్రకు ఆధారాలు కావాలి. అందుకే, 'కల్పిత నాయకుడు' వివాదానికి నిజమైన పరీక్ష ఒక్కటే.. పుస్తకంలోని ప్రతి పెద్ద వాదనకు దాని వెనుక ఉన్న ఆధారం ఏమిటి? ఈ పుస్తకం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే సామాజిక, రాజకీయ చర్చను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. రచయిత



వాదనలు, విమర్శకుల అభ్యంతరాలు రెండింటినీ విడివిడిగా పరిశీలించకుండా తుది తీర్పుకు వెళ్లడం కంటే, పుస్తకంలోని అసలు వాదనలను ఆధారాలతో పరిశీలించడం మరింత అర్థవంతమైన మార్గంగా చెప్పుకోవచ్చు.

**అంజిబాబు చిట్టిమల్ల**
**సీనియర్ జర్నలిస్ట్**
**ఫోన్:9848995528**

## పండుగ రద్దీకి రైల్వే ఏర్పాట్లు.. ఏపీ, తెలంగాణ మధ్య ప్రత్యేక రైళ్లు

**దసరా పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ప్రకటన**

**చర్లపల్లి - శ్రీకాకుళం మధ్య మొత్తం 16 సర్వీసులు**

**అక్టోబర్, నవంబర్ నెలల్లో అందుబాటులోకి**

**విజయవాడ, రాజమండ్రి, విజయనగరం మీదుగా ప్రయాణం**

**చర్లపల్లి - నాగర్‌కోయిల్ మార్గంలో మరో 10 ప్రత్యేక సర్వీసులు**

దసరా పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీని నివారించేందుకు చర్లపల్లి – శ్రీకాకుళం మధ్య 16 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైళ్లను అక్టోబర్, నవంబర్ నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నారు. షెడ్యూల్ వివరాల ప్రకారం.. రైలు నంబర్ 07037 (చర్లపల్లి – శ్రీకాకుళం) అక్టోబర్ 6, 13, 20, 27 తేదీలతో పాటు నవంబర్ 3, 10, 17, 24 తేదీల్లో నడవనుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 07038 (శ్రీకాకుళం – చర్లపల్లి) అక్టోబర్ 7, 14, 21, 28 మరియు



నవంబర్ 4, 11, 18, 25 తేదీల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, సింహాచలం, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్లలో ఆగుతాయి. వీటితో పాటు చర్లపల్లి – నాగర్‌కోయిల్ మార్గంలోనూ 10 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైలు నంబర్ 07535 సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 23 వరకు ప్రతి శుక్రవారం, రైలు నంబర్ 07536 సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 25 వరకు ప్రతి ఆదివారం నడవనున్నాయి. పండుగ సీజన్‌లో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ఈ ప్రత్యేక సర్వీసులను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 21-9-2026


# పేదల కళ్లకు వెలుగులు.. ఆరు మండలాల్లో సేవా జ్యోతి

## కడ్తాల్ లో ముగిసిన 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

## 19,791 మందికి కంటి పరీక్షలు.. 15,497 మందికి అద్దాలు..

## 876 మందికి ఉచిత ఆపరేషన్లు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యానికి దూరం కాకూడదనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాల పరంపరలో భాగంగా కడ్తాల్‌లో నిర్వహించిన 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. కడ్తాల్‌లో ఆరు రోజుల పాటు నిర్వహించిన ఈ శిబిరానికి 5,500 మందికి పైగా ప్రజలు హాజరుకాగా, 3,591 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన 2,422 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందించారు. కంటి శుక్లాలతో బాధపడుతున్న 154 మందికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఆరు మండలాల్లో విస్తరించిన సేవలు...**

వెల్దండలో ప్రారంభమైన ఉచిత కంటి వైద్య సేవలు ఆమనగల్, కల్వకుర్తి, మాడ్గుల, తలకొండపల్లి మీదుగా కడ్తాల్ వరకు ఆరు మండలాల్లో ఆరు మెగా శిబిరాలుగా విస్తరించాయి. ఇప్పటివరకు నిర్వహించిన ఆరు శిబిరాల్లో 19,791 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, 15,497 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించారు. అలాగే 876 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం. ప్రతి మనిషి జీవితంలో కంటి చూపు ఎంతో ముఖ్యమైనది. ముఖ్యంగా పేద కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితుల కారణంగా కంటి సమస్యలను నిర్లక్ష్యం చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి.





మా జీవితాల్లో మళ్లీ వెలుగులు నింపారు...

అలాంటి వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాం" అని అన్నారు. ఆర్థిక స్థోమత వైద్యానికి అడ్డంకి కాకూడదని, పేదరికం కారణంగా ఎవ్వరూ కంటి చూపును కోల్పోయే పరిస్థితి రాకూడదన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన చోట వైద్య సేవలను అందించేందుకు తమ వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. కడ్తాల్ శిబిరాన్ని విజయవంతం చేసిన శంకర నేత్రాలయ వైద్యులు, సిబ్బందికి, శిబిరానికి సహకరించిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ గ్రామాల నుంచి హాజరైన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**1 సేవకు ముగింపు లేదు.. ప్రయాణానికి విరామం లేదు...**

"కడ్తాల్ శిబిరం ముగిసింది కానీ పేదల కళ్లలో వెలుగులు నింపే సేవకు ముగింపు లేదు. ప్రజల కోసం సాగించే ప్రయాణానికి విరామం లేదు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ ఆరోగ్యం, విద్య, ఉపాధి తదితర రంగాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

**మా జీవితాల్లో మళ్లీ వెలుగులు నింపారు...**

ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న పలువురు లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కంటి చూపు సరిగా లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న సమయంలో ఉచిత కంటి వైద్య శిబిరం గురించి తెలుసుకుని పరీక్షలు చేయించుకున్నామని, కంటి సమస్యను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేయడంతో ప్రస్తుతం స్పష్టంగా చూడగలుగుతున్నామని తెలిపారు. డబ్బులు లేని తమలాంటి పేదలకు ఉచిత వైద్యం అందించి కళ్లలో వెలుగులు నింపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. "మా కళ్లకు చూపు మాత్రమే కాదు.. మా జీవితాల్లో మళ్లీ వెలుగులు తీసుకొచ్చారు" అని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు విష్ణు భరత్, సూపర్వైజర్ భానుప్రకాష్ రెడ్డి, సర్పంచ్ దాస్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, చంద్రశేఖర్, జగన్, కొండల్ యాదవ్, రమేష్ యాదవ్, మల్లేష్, శ్రీపతి, శేఖర్, మల్లేష్ నాయక్, శ్రీను, మహేష్ పాల్గొన్నారు.

# వడ్డేపల్లి రామాలయం వద్ద వైభవంగా గణేష్ ఉత్సవాలు

## గణేష్ నికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ జంపాల సైదులు లక్ష్మి సైదులు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ ని నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజున స్థానిక సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి ప్రవీణ్ శర్మ వేద మంత్రోచనలతో సర్పంచ్ దంపతులను ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం దగ్గరలో పూజా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది




క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595


# ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటు

## అధ్యక్షులుగా రాగం శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శిగా లింగాలే నరేష్ బాబు




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని మైనారిటీ బీసీ ఎస్సీ ఎస్టీ జనరల్ గురుకుల సొసైటీలకు చెందిన ఉపాధ్యాయులతో జిల్లా కమిటీ నిర్మాణ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 24 మంది సభ్యులతో ఖమ్మం జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా రాగం శ్రీనివాసులుప్రధాన కార్యదర్శిగా లింగాలే నరేష్ బాబు ఉపాధ్యక్షులుగా నాగేంద్రబాబు అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శిరీష కార్యదర్శిగా నరసింహారావు గౌరవ అధ్యక్షులుగా ఎండి జావిద్ భాష అదనపు ప్రధాన కార్యదర్శిగా వంశీకృష్ణ ఉపాధ్యక్షుడిగా నాగేంద్రమ్మ అసోసియేట్ అధ్యక్షులుగా భాస్కర్ అనిల్ కార్యదర్శిగా యాకయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా లాల్ సైదులు సతీష్ శ్వేత సంజీవరావు సతీష్ రెడ్డి ముత్యం పరిమళ లోకేష్ రామాచారి కరుణాకర్ మల్లికార్జున్ శేఖర్ లావణ్య అబిదా సల్మాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. అన్ని గురుకుల సొసైటీల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ వారి హక్కులు సమస్యల పరిష్కారం కోసం పిఆర్జీటీఏ ఆధ్వర్యంలో నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పిఆర్జీటీఏ రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పిఆర్జీటీఏ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గురుకుల వ్యవస్థలోని సమస్యల పరిష్కారానికి ఉమ్మడి గురుకులాల కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు 010 పద్దు ద్వారా జీతాల చెల్లింపు హెల్త్ కార్డుల జారీ కేర్‌టేకర్ల నియామకం వంటి ప్రధాన అంశాలపై సంఘం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. నూతన జిల్లా కమిటీ ఏర్పాటుతో ఖమ్మం జిల్లాలోని అన్ని గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలను సమర్ధవంతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు మరింత బలోపేతంగా పనిచేస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఆర్జీటీఏ రాష్ట్ర నాయకులు గుర్రం రమేష్ గౌడ్ డా. నిర్మలానందం ఉప్పు అశోక్ రామకృష్ణారెడ్డి నాగేశ్వరరావు విజయ్ లక్ష్మారెడ్డి సంజీవరెడ్డి పగుడాల నరసింహ జానకి రాములు తెలిపారు.



# బుద్ధారంలో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** లయన్స్ కంటి హాస్పిటల్ వైరా వారి ఆధ్వర్యంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ నేలకొండపల్లి వారి సహకారంతో బుద్ధారం గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ ఉచిత క్యాంపు ని బుద్ధారం గ్రామ సర్పంచ్ మేళ్లచెరువు సత్యం, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గెల్లా జగన్మోహన్ రావు, మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా భక్త రామదాసు సర్వీస్ సొసైటీ వారితో కలిసి లయన్స్ కంటి హాస్పిటల్ వారు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలలో ఎంతోమందికి కంటి చూపును ప్రసాదించడం హర్షించదగిన విషయం అన్నారు. ఈ క్యాంపు లో దాదాపు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 25 మందికి కంటి ఆపరేషన్ కి ఎంపిక చేయడం జరిగింది. లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్. కాపా మురళి కృష్ణ, ని హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు,ని మరియు హాస్పిటల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చా తిరుపతయ్య, కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్ర బాబు, ఐ క్యాంప్ చైర్మన్ గెల్లా జగన్ మోహనరావు,వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గంజికుంట్ల వెంకన్న,తెల్లగొర్ల లింగస్వామి, కె.వెంకట చారీ, గ్రామ పెద్దలు అరేకట్ల గురవయ్య, అరేకట్ల కొండలరావు,సామినేని వాసు, కాకాని ధనమూర్తి,మాజీ అధ్యక్షులు ఎటుకూరి వెంకటరామారావు యలమద్ది లెనిన్, పొన్నగని శ్రీనివాసరావు, డి.దేవిప్రసాద్, బి.నాగేశ్వరరావు, దేవరాశెట్టి లక్షణ్ రావు, ఎర్ర సైదయ్య, కొత్త వేణు, రేలా నర్సింహా రెడ్డి, మందడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ పట్టణంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ఆమనగల్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమనగల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ, మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మరియు నాయకులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక సమస్యలు తదితర అంశాలపై నాయకులతో మాట్లాడారు. అనంతరం ఆమనగల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో నిర్వహించిన శ్రీ గణేష్ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి ఆమనగల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను వేగవంతం చేసి, ఈ నెలాఖరులోగా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మంగళపల్లిలో ఇటీవల మృతి చెందిన ఎమ్మెల్యే బంధువు రాములమ్మ దశదిన కార్యక్రమం చుక్కాపూర్‌లోని ఎల్.వి. గార్డెన్స్‌లో నిర్వహించగా, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అక్కడికి వెళ్లి రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్, హయత్ నగర్:** శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని మాలోతు లైలా, బిచ్చు నాయక్ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ ఆచారి, బొల్లోజు వెంకటాచారి, శంకరమ్మ, సూర్యనగర్ కాలనీ అధ్యక్షులు ఐతగోని యాదగిరి గౌడ్, దశరథ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్, మల్లేష్, చక్రవర్తి, మోహన్, రంగ తదితరులు పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 సోమవారం 21-9-2026

# కల్మెట్ తండా లో సాగు, తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు

**నీరందక ఎండిపోతున్న పంట పొలాలు**

**ఆందోళనలో రైతులు**

**కల్మెట్ తండాలో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కరించాలి**

**పంట పొలాలను పరిశీలించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లుట్ల రఘు**





**క్రైమ్ మిర్రర్,పాలకీడు:** పాలకీడు మండలం కల్మెట్ తండా గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సాగు నీటి సమస్యలు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లట్ల రఘు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగునీరు అందకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో తాగడానికి కూడా సరిపడా నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవితో పాటు ప్రస్తుత పరిస్థితుల్లో కూడా నీటి సమస్య కొనసాగడం ఆందోళనకరమని వారు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లట్ల రఘు మాట్లాడుతూ.. రైతులకు సాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, కల్మెట్ తండా ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఐలయ్యకు అక్షర కిరిటీ బిరుదు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం కు చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు కవి రచయిత పంజాల ఐలయ్య కు అక్షర కిరిటీ బిరుదు లభించింది. 176 వ జాతీయ ద్వి శతాధిక కవి సమ్మేళనం శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కవితా పండుగ డా . పాల్ రాజ్ ఇంజనీర్ కాలేజీ లో ఆదివారం జరిగింది భద్రాచలం లో 200 మంది రచయితలు కవులు పాల్గొన్న సభ లో ముఖ్య అతిథిగా ఐటీడీఏ పీవో.బి.రాహుల్ , తాళ్లూరి పంచాక్షరయ్య, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణ్, పార్థసారథి వరలక్ష్మి, శ్రీనివాసాచార్యులు చేతులు మీదుగా అక్షర కిరీటి బిరుదు అందుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞాపిక ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు ఐలయ్యకు అక్షర కిరీటి బిరుదు లభించడంతో ఖమ్మం సాహిత్యకారులు అభినందించారు

# మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు : సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడలోని హరితపురి కాలనీ, సాయి హోమ్స్ కాలనీ, సిటీ సివిల్ కోర్ట్ కాలనీ, అలాగే బడంగ్‌పేట్ రోమా కాలనీ ఫేజ్-1లో మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతాల్లోని అభివృద్ధి అవసరాలను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకురాగా, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మారమ్మవాడలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**అన్నదాత దేశపాక కృష్ణ స్వామి వసంత కుటుంబ సభ్యులు**



**క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :-** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మారమ్మవాడ కాలనీలో యువ స్టార్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేశపాక కృష్ణస్వామి--వసంత కుటుంబ సభ్యులు గణేష్ మహారాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ మండపం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గణేష్ మహారాజుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశపాక కృష్ణస్వామి బంధుమిత్రులు, స్నేహితులు కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద వితరణలో సహకరించారు. మహిళలు సైతం అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ మహారాజును దర్శించుకున్నారు. యువ స్టార్ యూత్ కమిటీ సభ్యులు కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఉత్సాహంగా కొనసాగింది.

# బండ్లగూడ జాగీర్‌లో గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ బండ్లగూడ జాగీర్ డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిధర్ అపార్ట్‌మెంట్, ఒయాసిస్ అపార్ట్‌మెంట్, మహాలక్ష్మి అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఎమ్మెల్యే సందర్శించి స్వామివారికి పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, యువతను ఆయన అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవ సమితి నిర్వాహకులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ప్రతిష్ఠించిన గణేష్ మండపాన్ని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడ ిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు. గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండప నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా వినాయక చవితి వేడుకలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్ పరిధిలోని నార్సింగి లో వినాయక చవితి సందర్భంగా హాల్‌మార్క్ విసినియా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వినాయక లడ్డూ వేలంలో హరికృష్ణ--హారిక దంపతులు రూ.4 లక్షలకు లడ్డూను దక్కించుకుని విజేతలుగా నిలిచారు. అలాగే వెండి నాణెం వేలం రూ.50 వేలకు ముగియగా క్రాంతి--దుర్గారెడ్డి దంపతులు విజేతలుగా నిలిచారు. విజేతలకు వినాయక చవితి కమిటీ సభ్యులు, హాల్‌మార్క్ విసినియా మేనేజ్‌మెంట్ ప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తన పాటలతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన టాలీవుడ్ ప్రముఖ గీత రచయిత, జాతీయ అవార్డు గ్రహీత కాసర్ల శ్యామ్ను ఘనంగా సత్కరించారు. వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వాలంటీర్లు, విఎంసి, ఎఫ్ఎం టీమ్ సభ్యులు, హాల్‌మార్క్ విసినియా నివాసులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారం, సమిష్టి కృషితో వేడుకలను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.



# ఎమ్ఆర్పీఎస్, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా జగపతి అంజయ్య మాదిగ...

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్ఆర్పీఎస్)ఎమ్ఎస్పీ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎమ్ఆర్పీఎస్, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా జగపతి అంజయ్య, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ రావుగళ్ళ బాబు మాదిగ ప్రకటించారు ,నూతన కార్యవర్గం ఎమ్ఆర్పీఎస్ ఎమ్ఎస్పీ రాజ్యాధికార సూచన మేరకు, అధికార ప్రతినిధిగా సాంసంగ్ మాదిగ, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా సుదర్శన్ మాదిగ, ఎమ్ఎస్పీ అధికార ప్రతినిధిగా సింగారం దాసరి రాజు మాదిగ నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మందా కృష్ణ మాదిగ ఆశీస్సులతో, రాజ్యాధికార సూచన మేరకు ఎమ్ఆర్పీఎస్ /ఎమ్ఎస్పీ శేరిలింగంపల్లి మండల కార్యక్రమాలను బలోపేతం చేస్తామని, మాదిగ రిజర్వేషన్ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐత రమేష్ మాదిగ, సింగ దాసరి,నరేష్ మాదిగ, రాజేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన అమెరికన్



**వెంకటాపూర్ (రామప్ప ), క్రైమ మిర్రర్, సెప్టెంబర్ 20:** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని ఆదివారం అమెరికా దేశానికి చెందిన నోరా మాట్లండ్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు, శ్రీకాంత్, బద్రు, దశరథ్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అమృత అవెన్యూలో శ్రీ మహాగణపతి పూజలు, అన్నదానం





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బండ్లగూడ జాగీర్ పరిధిలోని అమృత అవెన్యూ కాలనీలో శ్రీ మహాగణపతి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులు, కాలనీ వాసుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, సుమన్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన భక్తులు, కాలనీ వాసులు గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అభినందించారు.

# మందమర్రిలో అఖిల భారత యాదవ మహాసభ విజయవంతం

## నీతికి నిజాయితీకి మారుపేరే యాదవ కులం: బండి సదానందం



**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 20 క్రైమ్ మిర్రర్:** అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా సంఘం అధ్యక్షులు బండి సదానంద ఆధ్వర్యంలో ఆదివారం మందమర్రి పట్టణంలోని ఇందు గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల ముఖ్య నాయకులు హాజరయ్యారని అన్నారు.యాదవులు కలిసిమెలిసి ఉండాలని అదేవిధంగా ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉంటూ యాదవ కులంలో ఏ ఒక్కరికి సమస్య వచ్చిన అందరం ఏకమై సమస్యను పరిష్కరించాలని అన్నారు.ఈ భూమ్మీద నాటి కాలం నుండి ,నేటి వరకు నీతి, నిజాయితీకి మారుపేరుగా యాదవ కులం ఉందంటూ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ శ్రీకృష్ణుడు పుట్టినటువంటి ఈ భూమిపై యాదవ కులానికి ఆదరణ పెంచాలని ,ఈ కులంలో పుట్టినందుకు, నేను చాలా సంతోషపడుతున్నానని వారు తెలిపారు.ఈ సంతోషాన్ని -నాతోపాటు కులంలో పుట్టిన అందరికీ అందజేయాలనే ఆకాంక్ష తో పాటు, మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి గ్రామాలలో రానున్న రోజుల్లో గ్రామ కమిటీలు ,మండల కమిటీలు ఏర్పాటుచేసి ,కొద్ది రోజుల్లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలలో నివసిస్తున్న యాదవ కులస్తులందరినీ ఏకం కావాలని అన్నారు. చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ,మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అదేవిధంగా యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గడ్డం వంశీ కృష్ణ ఎంపి ఆశీస్సులతో మంచిర్యాల జిల్లా ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి సంసిద్ధమవుతున్నామని అన్నారు .యాదవ సంఘ భవనాల నిర్మాణానికి ఆర్థికంగా చేయూతనిచ్చే విధంగా ఎమ్మెల్యే ,ఎంపీ కి మన కుల సభ్యుల అందరి పక్షాన వినతి పత్రం ఇస్తూ కోరిక నెరవేరే విధంగా చేస్తానని తెలిపారు. దీనికి కుల సభ్యులందరూ సహాయ -సహకారాలు అందించాలని పేర్కొన్నారు.

## శ్రీ గణేష్ గల్లీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం...



**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్ లో శ్రీ గణేష్ గల్లీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదానంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిరుపేదలకు, వృద్ధులకు కడుపునిండా భోజనం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో శ్రీ గణేష్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్, సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. సహకరించిన అందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

# యస్.వీ.యస్ అవాస అపార్ట్‌మెంట్‌లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎంక్లేవ్‌లోని యస్.వీ.యస్ అవాస (SVS Avasa) అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ అత్యంత ఘనంగా ముగిశాయి. ఆరు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకల్లో అపార్ట్‌మెంట్ వాసులు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 రకాల నైవేద్యాల సమర్పణ, కుంకుమ పూజ, రుద్రాభిషేకం, గణపతి హోమం మరియు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం వంటి అనేక రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి శ్రేయస్సులు కలగాలని మహిళలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు -- అన్నప్రసాద వితరణ**

ఉత్సవాల్లో భాగంగా చిన్నారుల కోసం నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించాయి. ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదాన్ని పంచిన ఈ వేడుకల అనంతరం భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అపార్ట్‌మెంట్ ఆవరణమంతా జై బోలో గణేష్ మహారాజ్ కి జై అనే నామస్మరణలతో మారుమోగింది.

**3 లక్షల 20 వేలకు వినాయక లడ్డూ దక్కించుకున్న ప్రకాష్ బిస్వాల్**

ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన వినాయకుని లడ్డూ వేలంపాట అత్యంత ఉత్సాహంగా సాగింది. పోటీ తీవ్రంగా సాగిన ఈ వేలంలో ప్రకాష్ బిస్వాల్ కుటుంబ సభ్యులు 3 లక్షల 20 వేలకు గణపతి ప్రసాదమైన లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా లడ్డూను సొంతం చేసుకున్న ప్రకాష్ బిస్వాల్ కుటుంబ సభ్యులతో పాటు విగ్రహ దాత సతీష్ కుమార్ కుటుంబ సభ్యులను, పెద్ద లడ్డూ దాత సాయి కుటుంబ సభ్యులను, చిన్న లడ్డూ దాత శ్రీనివాస రావు కుటుంబ సభ్యులను, గత సవత్సరం లడ్డూ ను వేలంపాటలో దక్కించుకున్న సుధీర్ కుటుంబ సభ్యులను అవాస అపార్ట్‌మెంట్ అసోసియేషన్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

**గంగారాం చెరువులో శోభాయాత్రగా నిమజ్జనం**

ఆరు రోజుల పాటు నిత్య పూజలు అందుకున్న వినాయక విగ్రహాన్ని భక్తుల జయజయధ్వానాలు, నామస్మరణల నడుమ గంగారాం చెరువుకు తరలించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. అవాస అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శివ జగన్, ఉత్సవ కమిటీ సభ్యులు అరవింద్, రమాకాంత్, వెంకట్, పవన్, దీపక్, వీర కుమారి, ఉషా, రాఘవి, లక్ష్మి, ఉషారాణి, రాధారాణి మరియు అవాస నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.





# మణికొండ, నేక్నాంపూర్‌లో గణేష్ మండపాల సందర్శన



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మణికొండ, నేక్నాంపూర్ డివిజన్లలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వర స్వామిని ప్రార్థించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, బొక్క బాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోచమ్మ కాలనీ అధ్యక్షులు రాఘవరెడ్డి, మణికొండ డివిజన్ అధ్యక్షులు బి. రవికాంత్ రెడ్డి, విఘ్నేష్ మహారాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు జొన్నాడ సిద్ధప్ప, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరి బీరప్ప, కనాటి సత్యనారాయణ, సదాపాటిల్ రాము, రాజేష్, కిరణ్, గణేష్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు బస్టాండ్‌లో వరుస జేబుదొంగతనాలు

**ఆర్టీసీ భద్రతా సిబ్బంది ఉన్నా ప్రయాణికులకు భద్రత కరువు**

**ఆదివారం ఇద్దరు మహిళలపై జేబుదొంగల ప్రతాపం**



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 20: పటాన్‌చెరు ఆర్టీసీ బస్టాండ్ జేబుదొంగలకు అడ్డాగా మారుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బస్టాండ్‌లో వరుసగా దొంగతనాలు జరుగుతున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు, భద్రతా సిబ్బంది, పోలీసులు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం బస్టాండ్‌లో ఇద్దరు మహిళల వద్ద జేబుదొంగలు చేతివాటం ప్రదర్శించినట్లు సమాచారం. డబ్బులు, విలువైన వస్తువులు పోగొట్టుకున్న మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. తమ సమస్యను ఆర్టీసీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని బాధితులు వాపోయారు.బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దొంగతనాలు జరుగుతున్న విషయం అధికారులకు తెలిసినా అడ్డుకట్ట వేయడంలో విఫలమవుతున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. భద్రతా సిబ్బంది ఉన్నా జేబుదొంగలు స్వేచ్ఛగా తిరుగుతుండటం ఆర్టీసీ భద్రతా వ్యవస్థపై అనుమానాలకు తావిస్తోంది.'టికెట్ తీసుకునే ప్రయాణికుడి భద్రత కూడా ఆర్టీసీ బాధ్యత కాదా?' అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. వరుస ఘటనలపై ఇకనైనా ఆర్టీసీ యాజమాన్యం స్పందించి బస్టాండ్‌లోని సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేయించి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించాలని కోరుతున్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని జేబుదొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




# ప్రపంచ శాంతి -- సామరస్యానికి టీజీపీఏ శిక్షణార్థుల అడుగులు



ట్యాంక్‌బండ్‌పై విశ్వ శాంతి యాత్రలో 58 మంది టీజీపీఏ శిక్షణార్థుల భాగస్వామ్యం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రపంచ శాంతి, సోదరభావం, సామరస్యం మరియు మానవతా విలువలను చాటిచెప్పే ఉద్దేశంతో అఖిల భారతీయ ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన విశ్వ శాంతి యాత్రలో ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)కి చెందిన 58 మంది శిక్షణార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిస్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఔట్‌డోర్ అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రాంబాబు పర్యవేక్షణలో, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ చైతన్యతో పాటు శిక్షణార్థులు ఈ యాత్రలో పాల్గొన్నారు. విశ్వశాంతి యాత్ర సంఘం లైజన్‌గా మునీష్ సమన్వయం చేశారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, సామరస్యం నెలకొనాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ యాత్రలో వివిధ వర్గాల ప్రతినిధులతో పాటు టీజీపీఏ శిక్షణార్థులు పాల్గొని విశ్వ శాంతి -- మానవతా సమైక్యత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. పోలీస్ శిక్షణలో వృత్తిపరమైన నైపుణ్యాలతో పాటు క్రమశిక్షణ, మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, శాంతి మరియు సామరస్య భావనలను పెంపొందించేందుకు టీజీపీఏ ప్రాధాన్యత ఇస్తోంది. ఈ నేపథ్యంలో విశ్వ శాంతి యాత్రలో శిక్షణార్థుల భాగస్వామ్యం శాంతియుత సమాజ నిర్మాణం పట్ల వారి నిబద్ధతను ప్రతిబింబించింది. శాంతి కోసం అడుగులు.. సామరస్యం కోసం సంకల్పం.. మానవత కోసం పోలీస్ శిక్షణార్థుల భాగస్వామ్యంగా ఈ విశ్వ శాంతి యాత్ర నిలిచింది.

# అత్తాపూర్‌లో గణేష్ మండపాలకు పోరెడ్డి ధర్మారెడ్డి సందర్శన



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని పలు గణేష్ మండపాలను పోరెడ్డి ధర్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వర స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల యాదయ్య, సరికొండ దుర్గేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఉపాధ్యక్షులు రవీందర్ యాదవ్, శ్రీకాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేక్నాంపూర్ ఫ్లోటిల్ల అపార్ట్మెంట్స్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నేక్నాంపూర్‌లోని ఫ్లోటిల్ల అపార్ట్మెంట్స్‌లో గత ఏడు రోజులుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అపార్ట్మెంట్స్ వాసులు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తూ గణనాథుడిని కొలుస్తున్నారు. ఈ సందర్భంగా మణికొండ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మెరుగు జితేందర్, మాజీ కౌన్సిలర్లు, ఇతర రాజకీయ ప్రముఖులు ఫ్లోటిల్ల అపార్ట్మెంట్స్‌లోని గణేష్ మండపాన్ని సందర్శించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులను అభినందించిన నాయకులు, గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందించేలా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అపార్ట్మెంట్స్ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందారు.



# నార్సింగి ఖానాపూర్‌లో ప్రార్థన మందిరం వద్ద ఇరువర్గాల ఘర్షణ

**కుర్చీలు, కర్రలతో పరస్పర దాడులు.. పలువురికి గాయాలు**

**లాఠీచార్జ్‌తో ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు..**

**గ్రామంలో ఉద్రిక్తత**





**గండిపేట,(క్రైమ్ మిర్రర్):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ప్రార్థన మందిరం వద్ద ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. ప్రార్థనలు జరుగుతున్న సమయంలో ఇరువర్గాల మధ్య తలెత్తిన వివాదం తీవ్రరూపం దాల్చడంతో పరస్పరం దాడులకు దిగినట్లు సమాచారం. కుర్చీలు, కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో పలువురికి గాయాలైనట్లు తెలిసింది. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు ఇరువర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేసినట్లు సమాచారం. ఘర్షణలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో ఖానాపూర్ గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చర్చి స్థలం, నిర్వహణ కమిటీ విషయంలో కొంతకాలంగా ఇరువర్గాల మధ్య వివాదం కొనసాగుతున్నట్లు స్థానికంగా సమాచారం. 1991లో నారాయణగూడ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఖానాపూర్‌లో బాప్టిస్ట్ చర్చిని ఏర్పాటు చేసినట్లు ప్రస్తుత నిర్వాహకులు పేర్కొంటున్నారు. అయితే, గత కొంతకాలంగా చర్చి స్థలాన్ని ఆక్రమించేందుకు ఓ వర్గం ప్రయత్నిస్తోందని మరో వర్గం ఆరోపిస్తోంది. చర్చి నిర్వాహకులకు సమాచారం లేకుండా 2018లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు కొత్త కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కొత్త కమిటీ ఏర్పాటు చేసిన విషయం వెలుగులోకి రావడంతో పాటు చర్చి స్థలంలో బోర్డు ఏర్పాటు చేసేందుకు ఓ వర్గం ప్రయత్నించగా, మరో వర్గం అడ్డుకోవడంతో వివాదం మరింత ముదిరినట్లు తెలుస్తోంది. చర్చి స్థలం, నిర్వహణ కమిటీ విషయంలో ఇరువర్గాల మధ్య గతంలోనూ వివాదాలు, ఘర్షణలు చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఇరువర్గాలు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలిసింది. ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి హెచ్చరించినట్లు సమాచారం. అయినప్పటికీ, తాజాగా మరోసారి ప్రార్థనలు జరుగుతున్న సమయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకోవడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. ప్రస్తుతం పోలీసులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. ఘర్షణకు దారితీసిన పూర్తి కారణాలు, గాయపడిన వారి సంఖ్య, వారి పరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడికావాల్సి ఉంది.

## మాదాపూర్ ఐటీసీ కోహినూర్ వివాదం.. 13 మందికి హైకోర్టు ఊరట?

**తమకు హక్కులు ఉన్నాయంటూ కొందరి ఆందోళనలు.. అవి వాస్తవాలు కావంటున్న మరో వర్గం**

**ఫేక్ ధర్నాలు, తప్పుడు ప్రచారాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



హైదరాబాద్, మాదాపూర్: ఐటీసీ కోహినూర్ పరిసర ప్రాంతానికి సంబంధించిన వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గంగారం యాదవ్ ఆధ్వర్యంలో ఉన్న 13 మంది వ్యక్తులకు సంబంధించి హైకోర్టులో జరిగిన న్యాయపరమైన పరిణామాలు తమకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే ఇదే వ్యవహారంలో తమకు కూడా భాగస్వామ్యం, హక్కులు ఉన్నాయంటూ కొందరు వ్యక్తులు ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తూ ప్రచారం చేస్తున్నారని 13 మంది తరఫు వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ ధర్నాలకు, ప్రచారానికి చట్టపరమైన ఆధారాలు లేవు. తప్పుడు సమాచారం, నిరాధార ఆరోపణలు, నకిలీ ధర్నాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ముఖ్యంగా కొన్ని మీడియా వేదికల ద్వారా వాస్తవ నిర్ధారణ లేకుండా వార్తలు ప్రసారం చేస్తున్నారని పేర్కొంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రచారాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులు తమ ఆరోపణలకు ఆధారాలు చూపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తప్పుడు వార్తలు ప్రసారం చేసినట్లు నిర్ధారణ అయితే సంబంధిత మీడియా సంస్థలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.



## మహేశ్వరం విప్రో జంక్షన్ సమీపంలో పోలీసుల వాహన తనిఖీలు..!

**నిబంధనలు పాటించని వాహనదారులకు చలాన్ల మోత...!**

**హెల్మెట్ లేకుంటే చలాన్ తప్పదు --- మహేశ్వరం పోలీసుల హెచ్చరిక**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** విజిబుల్ పోలీసింగ్, రోడ్డు భద్రతలో భాగంగా మహేశ్వరం పోలీసులు శనివారం విప్రో జంక్షన్ లో భారీ వాహన తనిఖీలు చేపట్టారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ ఎస్. రఘువేంద్ర రెడ్డి ఆధ్వర్యంలోఎస్ఐ, ఏఎస్ఐ, పీటర్ మొబైల్-1 మరియు బీసీ-2 సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు మొత్తం రూ.1,850 విలువైన ఈ-చలాన్లు విధించారు. పాపిలాన్ పరికరం ద్వారా 10 మంది వ్యక్తుల వివరాలను ధృవీకరించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని పోలీసులు అవగాహన కల్పించారు. వాహనదారులందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, సురక్షిత రవాణాకు పోలీసులకు సహకరించాలని ఇన్ స్పెక్టర్ రఘువేంద్ర రెడ్డి సూచించారు.

## శంకర్‌పల్లి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం - తప్పిన పెను ముప్పు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ఎల్వర్తి మూలమలుపు వద్ద ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దుర్గమ్మ ఆలయం సమీపంలో ఓ కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది.ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. వేగంగా వస్తున్న కారు ఒక్కసారిగా అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొంది.కారులో నలుగురు ప్రయాణికులు మరియు ఒక 5 సంవత్సరాల బాలుడు ఉన్నట్లు సమాచారం. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, అందరూ సురక్షితంగా బయటపడ్డారని స్థానికులు తెలిపారు. కారు ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది.స్థానికులు వెంటనే స్పందించి కారులో ఉన్న వారిని బయటకు తీశారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, నిర్లక్ష్యం ప్రాణాలకే ముప్పు అని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## నర్సాపూర్ బస్టాండ్‌లో గుర్తుతెలియని బాలుడు



నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 20: నర్సాపూర్ బస్టాండ్‌లో సుమారు 11--12 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని బాలుడు కనిపించినట్లు నర్సాపూర్ పోలీసులు తెలిపారు. బాలుడు నీలం రంగు షర్ట్ లేదా టీషర్ట్, నలుపు రంగు నైట్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. బాలుడికి మాటలు రావడం లేదని, మానసిక పరిస్థితి సరిగా లేనట్లు కనిపిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాలుడిని ఎవరైనా గుర్తించినా, అతని కుటుంబ సభ్యులు లేదా బంధువుల ఆచూకీ తెలిసినా వెంటనే నర్సాపూర్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ రంజిత్ రెడ్డి కోరారు. సమాచారం కోసం 8712657940 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## బోరబండలో అంగరంగ వైభవంగా బాల గణేష్ వేడుకలు

**లక్కీడ్రాలో లడ్డు..43 వేల కలశం బహుమతి దక్కించుకున్న గోపి--సుజాత దంపతులు**



హైదరాబాద్, బోరబండ: వివేకానంద నగర్ రోడ్ నంబర్--5లో బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, ప్రత్యేక కార్యక్రమాలకు స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో గోపి--సుజాత దంపతులు లడ్డు బహుమతి. రావటం జరిగింది. రూ.43,000 విలువైన కలశం గెలుచుకున్నారు. అదేవిధంగా భక్తుల కోసం లడ్డు బహుమతి లక్కీ డ్రాను కూడా నిర్వహించారు.ఐదు రోజుల పాటు సాగిన వేడుకల్లో స్థానికులు, యువత ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరిరోజు నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంతో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది మరింత వైభవంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించేందుకు స్థానికుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.



## బోరబండ వివేకానంద నగర్ లో ఘనంగా బాల గణేష్ నిమజ్జనం

**అంగరంగ వైభవంగా ఐదు రోజుల ఉత్సవాలు..**

**ఆటపాటలు, కోలాటాలతో సందడిగా వేడుకలు**

**హైదరాబాద్, బోరబండ:** బోరబండ వివేకానంద నగర్ రోడ్ నంబర్ 5లో బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన గణేష్ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన బాల గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ భక్తులను ఆకట్టుకునేలా ఆటపాటలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో మొదటి లడ్డూను రాహుల్ దంపతులు రూ.1,16,516కు దక్కించుకున్నారు. రెండో లడ్డూను సందీప్ దంపతులు రూ.1,16,000కు సొంతం చేసుకున్నారు. అలాగే కలశాన్ని గోపి--సుజాత దంపతులు రూ.43,000కు దక్కించుకున్నారు. ఐదు రోజుల పాటు బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చివరి రోజు నిమజ్జన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉత్సవాలను విజయవంతం చేసిన కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.





## బీరప్ప కురుమ సంఘం అధ్యక్షునిగా పరిదే సతీష్

**ఆలేరు, సెప్టెంబర్ 20:** మండలంలోని కొలనుపాకలో బీరప్ప కురుమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా పరిదే సతీష్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా వగ్గు మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా వగ్గు బాలరాజు, సహాయ కార్యదర్శిగా పోతరాజు బలరాం, కోశాధికారిగా చుక్కల బాలయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జన్నె బాలరాజు, వగ్గు శ్రీశైలం, రేగు వెంకటేష్, వగ్గు మల్లేశం, కొడారి శ్రీను, ఐల వెంకటేష్లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు సంఘం అభివృద్ధికి, కురుమ సమాజ సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద కురుమ వగ్గు శ్రీశైలం, చల్మోజి బండ వీర మల్లయ్య, వగ్గు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.